BHARATH SAMACHAR DIGITAL

13, అక్టోబర్ 2025, సోమవారం భారత్ సమాచార్

‘ఆర్టీఐ సామాన్యుడి వజ్రాయుధం’



భారత్ సమాచార్.నెట్, రాజన్న సిరిసిల్ల: ప్రశ్నించడం మన ప్రాథమిక హక్కు అని, సమాచార హక్కు చట్టం (RTI) సామాన్యుడి చేతిలో బ్రహ్మాస్త్రం లాంటిదని ఫోరం ఫర్ ఇన్ఫర్మేషన్ రైట్స్ రాష్ట్ర అధ్యక్షుడు తొగరి కరుణాకర్

అన్నారు. వేములవాడలో ఆయన మాట్లాడుతూ.. ఈ చట్టం అధికారులు పాల్పడే అవినీతి, అక్రమాలను వెలికి తీయడానికి ఉపయోగపడుతుందన్నారు. అక్టోబర్ 12న అమల్లోకి వచ్చిన ఈ చట్టంపై ప్రజలకు మరింత అవగాహన కల్పించేందుకు త్వరలో రాష్ట్రమంతటా అవగాహన సదస్సులు నిర్వహిస్తామని ఆయన ప్రకటించారు. ప్రజలు చట్టాన్ని సక్రమంగా వినియోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

మరిన్ని కథనాలు

> సిరిగిరి రమేష్ కేసులో ప్రధాన నిందితుడు అరెస్ట్

© 2025 Bharath Samachar